వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



గౌలిపురా: ఏప్రిల్ 12న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని లాల్‌దర్వాజాలో ఆదివారం విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ..గౌలిపురాలోని మిత్రా క్లబ్ మైదానం నుంచి ఈ వీర హనుమాన్ విజయ యాత్ర కొనసాగుతుందన్నారు. బజరంగ్ దళ్, వీహెచ్‌పీ నాయకులు ముఖేశ్ యాదవ్, విశాల్ ప్రసాద్, విశాల్ సునాకర్, భానుమూర్తి, పవన్, శ్రీరామ, కార్తీక్, సునీల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

హిందూ రాష్ట్ర సాధనకు కృషి చేయాలి



వేడుకల్లో సిద్దేశ్వర్ నందగిరి మహారాజ్ తదితరులు

జియాగూడ: హిందూ రాష్ట్ర సాధనకు అందరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ మహా మండలేశ్వర్ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం సీతారామ్‌బాగ్‌లో శ్రీ దత్తాత్రేయ నవగ్రహ ఆలయ సొసైటీ చైర్మన్ బద్రినాథ్ సింగ్, కోశాధికారి గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సీతారామ కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. శ్రీరాముడి అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడిచి ఆయన మార్గదర్శకాలను పాటిస్తే అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా గోపాల్‌సింగ్, బద్రినాథ్ సింగ్ ఆధ్వర్యంలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ థియేటర్ మీడియా రిపట్టరి నిర్వహిస్తున్న 24వ శిక్షణ శిబిరం వాల్ పోస్టర్‌ను ఆదివారం రవీంద్రభారతిలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఔత్సాహిక యువతీ యువకులకు ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి 45 రోజుల పాటు ప్రొడక్షన్ ఓరియంటెడ్ థియేటర్ యాక్టింగ్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు రమేష్ కిషన్‌గౌడ్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 73968 17623, 92471 40023 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

దేశానికే శ్రీరాముడు ఆదర్శం



శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కవిత

అబిడ్స్: భారతదేశానికి శ్రీరాముడు ఆదర్శమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఆదివారం ధూల్‌పేట్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్‌సింగ్, పప్పుమాత్రే ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి పల్లకీ శోభాయాత్రను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కవిత మాట్లాడుతూ..శ్రీరామ నవమి ఉత్సవాలు ధూల్‌పేట్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ నుంచి ధూల్‌పేట మార్గం వరకు ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ సింగ్, పప్పుమాత్రే, ఆశీష్‌కుమార్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ కోళ్ల ప్రదీప్‌రాజ్ పాల్గొన్నారు.

103 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చాంద్రాయణగుట్ట: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసారావు వివరాల ప్రకారం..బోరబండకు చెందిన మహ్మద్ యూసుఫ్ (45) డీసీఎం డ్రైవర్. చాంద్రాయణగుట్టకు చెందిన విఖార్, అలీం స్థానికుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తున్నారు. అంతేకాక యూసుఫ్ ద్వారా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, చాంద్రాయణగుట్ట పోలీసులు ఆదివారం దాడిచేసి 103 క్వింటాళ్ల బియ్యం, డీసీఎంను స్వాధీనం చేసుకున్నారు.



లంగర్‌హౌస్ రాంలీలా మైదానంలో..



కల్యాణ వేడుకలో ముత్యాల శేఖర్‌బాబు, అత్తాపురం గణేష్ కుటుంబీకులతో రాహుల్‌దాస్ బాబా



ముత్యాల తలంబ్రాలు



ఆకర్షణగా ఛత్రపతి శంభాజీ మహారాజ్ విగ్రహం



శోభాయాత్రలో గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమామహేంద్ర, దక్షిణ మండలం డీసీపీ స్నేహమెహ్రా, చార్మినార్ ఏసీపీ చంద్రశేఖర్



జియాగూడ సమర్థ నారాయణ ఆశ్రమంలో..



మహంకాళి ఆలయంలో..చైర్మన్ ఆంజనేయులు తదితరులు

రాములోరి కల్యాణం..
పులకించిన భక్తజనం



దబీర్‌పురా కోమటివాడిలో..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం శ్రీరామ నవమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణమహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర సందడిగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



నాంపల్లిలో..



శోభాయాత్రలో బల్‌రామ్ యాదవ్ తదితరులు



విశ్వేశ్వర్‌నగర్‌లో.. తూమ్‌కుంట అరుణ్‌కుమార్



మీరాలంమండిలో.. మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వర రావు, ఇన్‌స్పెక్టర్ రవీందర్, గాజుల అంజయ్య



నాంపల్లిలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు



బీజేపీ నేత కొల్లూరి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో..



శోభాయాత్రలో బీజేపీ నేత గోవింద్‌రాఠి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్



సీతారామ్‌బాగ్‌లో..



గుడిమల్కాపూర్‌లో.. దేవర శ్రీనివాస్ తదితరులు



గోల్కొండ రిసాలబజార్‌లో.. సాయిబాబాచారి తదితరులు



శారదానగర్‌లో..



గోల్కొండలో శోభయాత్రలో బందోబస్తు నిర్వహిస్తున్న ఏసీపీ సయ్యద్ ఫయాజ్



గోషామహల్‌లో..ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు



మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో.. సీతారాముల కల్యాణం



భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవకు స్వాగతం పలుకుతున్న నాగనాథ్ మాశెట్టి



చండీహోమంలో పాల్గొన్న కాట రమేష్ దంపతులు



భరత్‌నగర్ పోచమ్మ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఇస్సామియా బజార్‌లో.. శ్రీకాంత్ యాదవ్ తదితరులు



జాంబాగ్‌లో.. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తదితరులు



హుస్సేనీఆలంలోని కాలభైరవ ఆలయం వద్ద శోభాయాత్రను ప్రారంభిస్తున్న డీసీపీ స్నేహ మెహ్రా



లలితాబాగ్‌లో..



పూల్‌బాగ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ లెనిన్‌బాబు



కల్యాణోత్సవంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, జితేంద్ర



శ్రీ నిరాకర్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో..



శంకర్‌నగర్‌లో.. టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ రాములు

సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యం



నియామక పత్రాన్ని అందుకుంటున్న సంతోష్ శర్మ కొఠారి

నాంపల్లి: సనాతన ధర్మ పరిరక్షణే తమ సంస్థ లక్ష్యమని శ్రీ హిందూ తఖ్త్ దక్షిణ భారత అధ్యక్షుడు సంతోష్ శర్మ కొఠారి అన్నారు. శ్రీ ఆది శంకరాచార్యులచే స్థాపించిన శ్రీ హిందూ తఖ్త్ సంస్థ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఆదివారం మాసబ్‌ట్యాంక్ శ్రీరామ్‌నగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రసంగించారు. దక్షిణ భారత మంతా శ్రీ హిందూ తఖ్త్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. అతి త్వరలోనే తమ కార్యాచరణను ప్రకటిస్తామని, అన్ని రాష్ట్రాలకు, జిల్లాలకు అధ్యక్ష, కార్యదర్శులను నియమిస్తామని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఇదే..

శ్రీ హిందూ తఖ్త్ దక్షిణ భారత దేశ అధ్యక్షుడిగా సంతోష్ శర్మ కొఠారి, ఉపాధ్యక్షులుగా రాకేశ్ కుమార్, కోటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా డి.ఆనందరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ మూర్తి వంగర, కార్యవర్గ సభ్యులుగా ఎ.మురళీధర్, లీగల్ సెల్ ముఖ్య సలహాదారు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జె.సాంబశివరావు, లీగల్ సలహాదారు, హైకోర్టు న్యాయవాది జి.ఎల్.నర్సింహారావు, మీడియా సలహాదారులుగా శ్రీకాంతాచారి ఎన్నికయ్యారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



గుడిమల్కాపూర్‌లో ..



గౌలిపురా చౌరస్తాలో..

గౌలిపురా: గౌలిపురా చౌరస్తాలో ఆదివారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవానికి కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, నాయకులు ఆదర్ల మహేశ్, రఘుకాంత్, ధీరజ్‌లాల్, జమాల్‌పూర్ అశోక్, కె.రాజ్ కుమార్, రాజేశ్వర్, కొడి సురేందర్, ఎ.మహేందర్ గి పాల్గొన్నారు. అలాగే హనుమాన్‌నగర్ ఫేజ్–2లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లి శివచంద్రగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

గోల్కొండలో..

గోల్కొండ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గుడిమల్కాపూర్, గోల్కొండ, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బీజేపీ పతాకావిష్కరణ గావించారు.